www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 25, అక్టోబర్ 2024 పేజీలు: 04



# యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

## రబీకి సాగునీరందించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలి..

- ప్రభుత్వ భూములు గుర్తించాలి
- తండాలకు లింకు రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి..
- నియోజకవర్గ సయి అధికారుల సమీక్ష సమావేశంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

2 లో..





# బాల్మర్ గ్రామపంచాయతీ అవినీతి బట్టబయలు?

అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్ అక్టోబర్ 24:

నాగర్ కర్నూలు జిల్లా బల్మూరు గ్రామపంచాయతీలో ఎలాంటి గ్రామ తీర్మానాలు, గ్రామ సభలు నిర్వహించకుండా ఏకపక్షంగా పంచాయతీ కార్యదర్శి, అప్పుడున్న గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో దాదాపు మూడున్నర కోట్లకు పైగా అవినీతి జరిగిందని గ్రామస్తులు కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ దృష్టికి తీసుకెళ్లారు. అందుకు స్పందించిన కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు మంచి కట్ల అనిల్ మిగతా 2లో..

# కొత్త ట్రాక్టర్లు ప్రారంభం..

## అచ్చంపేటలో ప్రారంభించిన ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ

## అనంతరం 2024-25 బడ్జెట్ సమావేశానికి హాజరు..



అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్ అక్టోబర్ 24:

అచ్చంపేట పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసతో కలిసి మున్సిపల్ కొనుగోలు చేసిన నూతన ట్రాక్టర్లను ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించడం జరిగినది. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించిన 2024 25 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ ప్రత్యేక సమావేశంలో పాల్గొని పట్టణంలో ఉన్నటువంటి సమస్యల పైన ఏ విధంగా అధిగమించాలి. సమస్యలు మిగతా 2లో..



# యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులు పూర్తి చేయాలి



**పాలకుర్తి (నేటి ఫోకస్ న్యూస్)-అక్టోబర్ 24:** పాలకుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్, ఇరిగేషన్, రెవిన్యూ, ఐటీడీఏ శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ భవనాల నిర్మాణాలు, గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండే విధంగా సబ్ సెంటర్ల భవన నిర్మాణాలు, లింకు రోడ్ల నిర్మాణాలు, సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మండలాల వారీగా నిర్వహించిన సమీక్ష సమావేశంలో అభివృద్ధి పనుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధిలో రాజీ పడేదే లేదని అన్నారు. నిబంధనలకు అనుగుణంగా పనులన్నింటిని వెంటనే పూర్తి చేయాలని, పెండింగ్ పనులు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నియోజకవర్గంలో అభివృద్ధి కుంటూ పడొద్దు అని అధికారులకు సూచించారు. పెండింగ్ పనులు పూర్తి చేయని కాంట్రాక్టర్లను పనులు చేసే విధంగా ఒత్తిడి తీసుకురావాలన్నారు. రైతులు రబీలో సాగు చేసే పంటలు ఎండిపోకుండా చర్యలు చేపట్టాలని, సాగునీరుహాఅందించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. సాగు నీరందక గత ఏడాది పంటలు ఎండిపోయాయని, వాటిని అధిగమించేందుకు అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. 4 ఎల్ కెనాల్ పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. రైతులు నీటిని వృధా చేయకుండా జాగ్రత్త తీసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పాలకుర్తి, చెన్నూర్ రిజర్వాయర్ పనులు పూర్తి చేసే విధంగా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. భూములు కోల్పోవుచున్న రైతులకుహా సకాలంలో పరిహారం అందే విధంగా చూడాలన్నారు. కాలువల మరమ్మత్తుపై ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ భూములను గుర్తించేందుకు రెవెన శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ భూములను ఆక్ర మించుకున్న వారి వివరాలను సేకరించాలని సూచించారు. కాలయాపన పేరుతో రిజి స్ట్రేషన్లపై నిర్లక్ష్యం చేయరాదని తెలిపా రు. ప్రభుత్వ భూముల ఆక్రమణను గుర్తించి హద్దులు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ భూములను కాపాడే విధంగా ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. తండాలకు లింకు రోడ్డు సౌకర్యం కల్పించాలని సదుద్దేశంతో పాలకుర్తి నియోజక వర్గానికి 16కోట్ల నిధులు మంజూరు చేశామని తెలిపారు. రోడ్డు సౌకర్యం లేని తండాలకు రోడ్డు సౌకర్యం కల్పించే విధంగా ప్రతిపాదనలను తయారు చేయాలని ఐటిడిఏ అధికారులను సూచించారు. నియోజకవర్గ అభివృద్ధిలో అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, అభివృద్ధిలో ఆదర్శ వంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఈఈలు రమేష్ బాబు, ప్రవీణ్, డిఈలు శ్రీకాంత్ శర్మ, సునీల్, పూర్ణ చందర్, పంచాయతీరాజ్ శాఖ డీఈ రామలింగాచారి, పాలకుర్తి తహసిల్దార్ శ్రీనివాస్, ఐటీడీఏ ఏఈ పుల్లయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, ధరావత్ సురేష్ నాయక్, నల్ల శ్రీరాములు పాల్గొన్నారు.



## చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే శిక్షలు తప్పవు

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రజిని

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:** పౌరులు సమాజంలో చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రజని అన్నా రు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలో వాగ్దేవి జూనియర్ కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. సందర్భంగా ఆమె మాట్లాడుతూ మైనర్ పిల్లలు వాహనాలను నడపరాదని సూచిం చారు. మైనర్లకు బాల్యవివాహాలు చేయరాదని వివ రించారు. పిల్లల చేత పనులు చేయించరాదని వివరించారు. చట్టాన్ని అతిక్రమిస్తే సమాజంలో పలు అనర్థాలు చోటు చేసుకుంటాయని మెరుగైన సమాజ నిర్మాణంలో విద్యార్థులు యువత పాత్ర ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు చట్టాలపై అవగాహన పెంచుకొని సన్మార్గంలో పయనించాలని వివరించారు. లోక్ అదాలత్‌లో ఉచిత న్యాయ సేవలు ఉన్నాయని అర్హులు అయిన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు సఖి లీగల్ కౌన్సిల్ దేగల కృష్ణయ్య మాట్లాడుతూ మహిళా చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్గొనబోమని ప్రతిజ్ఞ చేయిం చారు. అదేవిధంగా 14 సంవత్సరాల లోపు పిల్లలు పని చేయరాదని, పిల్లలను పనిలోకి పెట్టుకున్న వారిపై కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు. ఈ సదస్సులో సఖి కేంద్రం కార్యనిర్వాహకురాలు ఎం. కవిత న్యాయవాదులు నరేందర్ బాబు భరణి, కళాశాల ప్రధానాచార్యులు విజయ్ కుమార్, కళాశాల నిర్వాహకురాలు స్వప్న, అధ్యాపకులు భాను, అశోక్ సాగర్, శివరాజ్, శేఖర్ గౌడ్, రమేష్ నాయక్, రాములు, శివ, కృష్ణయ్య మరియు లోకదాలత్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.



# బాల్మూర్ గ్రామపంచాయతీ అవినీతి బట్టబయలు?

(మొదటి పేజీ తరువాయి..)

కుమార్ పర్యవేక్షణలో నాగర్ కర్నూల్ జిల్లా ఇంచార్జి మిద్దె శివప్రసాద్ అధ్యక్షతన బల్మూర్ గ్రామపంచాయతీలో రికార్డులు పరిశీలించారు. సీసీఆర్ బృందం మూడు నెలల క్రితం నమోదైన రికార్డులను తనిఖీలు చేయగా విస్తుపోయే నిజాలు బయటికి వచ్చాయన్నారు. ఈ నివేదికను అక్టోబర్ 21న కలెక్టర్ కు గ్రీవెన్స్ డే అందజేసినట్లు జిల్లా అధ్యక్షుడు తెలిపారు. బల్మూర్ గ్రామ పంచాయితీలో 2013 నుండి 2024 వరకు కార్యదర్శి ఇచ్చిన బ్యాంకు స్టేట్మెంట్ ప్రకారం అక్షరాల మూడు కోట్ల యాభై ఐదు లక్షల, పద్దెనిమి వేల ఐదు వందల నలభై మూడు రూపాయలు నిధులు ఖర్చు చేశారు. ఈ నిధుల గురించి గ్రామపంచాయతీలో, గ్రామ సమావేశాలు, గ్రామ సభలలో గానీ గ్రామ ఆమోదిత బడ్జెట్ నివేదిక చూపించలేదన్నారు. అలాగే గ్రామ తీర్మానాలు లేకుండా గ్రామ ఖర్చులకు సంబంధించిన ఓచర్లు, బిల్స్, రశీదులు, పనుల బిల్లులు సంబంధిత ఫైల్స్, పరిపాలన అనుమతులు, సాంకేతిక అనుమతులు, ఎస్టిమేట్స్, అగ్రిమెంట్లు, టెండర్ల ప్రక్రియ ఎస్టిమేషన్లు, వాటికీ సంబంధించిన ఒప్పంద పత్రాలు, సాంకేతిక అనుమతుల వివరాలు, ఎలాంటి బిల్లుల వివరాలు లేకుండానే డ్రా చేసినట్లు వారు చేపట్టిన విచారణలో తేటతెల్లమైందన్నారు.

**అధికారుల పర్యవేక్షణ లోపం..:** గ్రామ పంచాయతీకి సంబంధించిన భూములు, స్థిర, చర ఆస్తులను గ్రామ పంచాయతీ పేరుమీద రిజిస్టర్ చేయించుట, రికార్డులను నిర్వహించుట పంచాయితీ కార్యదర్శి బాధ్యత ఉంటుంది. గ్రామ పంచాయతీ ప్రొటెక్షన్ ఆఫ్ ప్రాపర్టీస్ రూల్స్ 2011 ప్రకారం గ్రామ పంచాయతీలకు సంబంధించిన భూములు, ఆస్తుల రక్షణకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలు తీసుకోలేదని గుర్తించారు. గ్రామ కార్యదర్శి, పంచాయితీ అధికారులు, డివిజనల్ పంచాయతీ అధికారులు, విస్తరణ అధికారులు (పిఆర్ఆర్డి) ప్రతి గ్రామపంచాయతీని కనీసం మూడు మాసాములకు ఒక్కసారి తనిఖీ చేయాల్సి ఉంటుంది. తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ చట్టం 2018, చట్టం వ్యతిరేకంగా బల్మూర్ గ్రామ కార్యదర్శి ఇచ్చిన స్టేట్మెంట్ ప్రకారం అన్ని అంశాల పై నిధులని విరుద్ధంగా ఖర్చు చేశారు. అది గుర్తించి జిల్లా మెజిస్ట్రేట్, జిల్లా పంచాయతీరాజ్ డీపీఓకి నివేదిక ఇచ్చి బల్మూర్ గ్రామపంచాయతీ కి సంబంధించిన చెక్ పవర్ ఉన్న సర్పంచి, ఉప సర్పంచ్ లపైన సంబంధిత శాఖలకు సంబంధించిన అధికారుల పైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ జీపీకి సంబంధించిన నిధులు దుర్వినియోగం చేసిన వారిని రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం తిరిగి ఆ నిధులన్నీ బల్మూర్ గ్రామపంచాయతీకి జమ చేయించాలని కలెక్టర్కు నివేదించిన నివేదికలో పొందుపరచామన్నారు. ఈ విచారణ కార్యక్రమంలో సీసీఆర్ బృందం పాల్గొన్నారు.



# కొత్త ట్రాక్టర్లు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి..)

తలెత్త కొండ ఎలాంటి కార్యచరణ చేయాలో ప్రత్యేక ప్రణాళిక రచించాలని మున్సిపల్ అధికారులకు సూచించడం జరిగింది. అదేవిధంగా మున్సిపాలిటీలో చేయవలసిన అభివృద్ధి పనులపై సుదీర్ఘంగా చర్చించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, కౌన్సిలర్లు మున్సిపాలిటీ అధికారులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పనిచేసి అభ్యర్థిని గెలిపించుకోవాలి

- మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:** కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిని సమన్వయంతో పనిచేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పిలుపునిచ్చారు. మహారాష్ట్రలో త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయనకు డిగ్రస్ నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జిగా బాధ్యతలు అప్పజెప్పారు. ఈ నేపథ్యంలో గురువారం డిగ్రస్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ కార్యాలయంలో స్థానిక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాణిక్ రావు ఠాక్రే కుమారుడు రాహుల్ ఠాక్రే ఎమ్మెల్యేకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమి ఘన విజయం సాధించబోతుందని జోస్యం చెప్పారు.





## భాగ్యనగర్ లో సీపీఎం పార్టీకి ఊపిరి పోసిన భాస్కరుడు కామ్రేడ్ ఎన్వీ భాస్కర్ రావు

### - ఆర్. సాంబశివరావు సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు

**ఫోకస్ న్యూస్, బాలానగర్ కంటోన్మెంట్ అక్టోబర్ 24:**

బాలానగర్ మండలలోని శ్రీ శ్రీ నగర్ భాస్కర్ రావు భవనంలో కామ్రేడ్ భాస్కరరావు కు ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు జి. వీరయ్య పాల్గొని భాస్కరరావు చిత్ర పటానికి పులా మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు ఆర్. సాంబశివ రావు మరియు సీపీఎం పార్టీ బాలానగర్ మండల కార్యదర్శి ఐలా పురం రాజశేఖర్ లు మాట్లాడుతూ... పార్టీ సభ్యుల కుటుంబాలతో క్యాడర్ లను సైదాంతికంగా మెలకువలు తెలిసేలా తయారు చేసిన మహానియుడు కామ్రేడ్ భాస్కర్ రావు అని అన్నారు. బాలానగర్ పారిశ్రామిక ప్రాంతంలోని ప్రభుత్వ రంగ సంస్థలలో ట్రేడ్ యూనియన్ అయిన సీఐటీయూ ఏర్పడటానికి కీలమైన నాయకులు కామ్రేడ్ భాస్కర్ రావు, హెచ్.ఎం.టి, హెచ్.ఏ.ఎల్ , బి.హెచ్.ఇ.ఎల్ ఆర్& డి, ఆల్విన్ ల ప్రభుత్వ సంస్థలలో సీఐటీ యూ నీ ఏర్పాట్లు చేశారు. పేదలు, అణిచివేయబడిన ప్రజలకు అండగా పోరాటం చేసిన వ్యకి 1978సం. లో సనత్ నగర్ నియోజవర్గం నుండి సీపీఎం పార్టీ గా పోటీ చేసి 1500ఓట్ల తేడాతో ఓడిపోయారు. సీఐటీయూగా చాలా కంపెనీ లలో అధ్యక్షులుగా గెలుపొందారు. బి హెచ్ ఇ ఎల్ ఆర్&డి లో పి. జనార్దన్ రెడ్డి కార్మిక నాయకుడు కామ్రేడ్ ఎన్వీ భాస్కర్ రావు అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కూకట్ పల్లి మండల కార్యదర్శి ఎం. శంకర్, సత్తయ్య, బాలానగర్ మండల కమిటీ సభ్యులు ఏ. విజయ, యాదగిరి, లక్ష్మీ పాల్గొన్నారు.


## వృద్ధాశ్రమానికి టీవీ బహూకరించిన 3 జీహెచ్ఆర్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్**



ప్రతి ఒక్కరి బాధ్యతగా వృద్ధులను అనాధలను ఆదుకోవాలని, 3జీ హెచ్ ఆర్ సర్వీసెస్ ప్రతినిదులు దీరాజ్ కుమార్, శిరీష లు అన్నారు. గురువారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని కార్పోరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా 3జీ హెచ్ ఆర్ సర్వీసెస్ ప్రతినిదులు దీరాజ్ కుమార్, శిరీషలు బుదవారం మడ్ ఫోర్ట్ లోని వృద్ధాశ్రమానికి స్మార్ట్ కలర్ టీవీని బహుకరించారు. అనంతరం మహేంద్ర హిల్స్ లోని అనాదశ్రమం పిల్లలకు స్కూల్ బ్యాగ్స్, మంచినీటి గ్లాసులను అందచేశారు. వృద్ధాశ్రమంలో వృద్దులు సంతోషం వ్యక్తం చేయడంతో పాటు 3జీ హెచ్ ఆర్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతినిదులు దీరజ్, శిరీషలను ఆశీర్వదించారు.

# గాంధీ భవన్ లో తెలంగాణప్రదేశ్ ఏఐసీసీ సోషల్ మీడియా సభ్యుల సమావేశం







**ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాలకుర్తి నియోజకవర్గం సోషల్ మీడియా టీం...**

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి శ్రావణ్ రాయపర్తి



హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో ఏఐసీసీ సో షల్ మీడియా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా మీడియా మరియు డిజిటల్ ప్లాట్ ఫారమ్ లో చైర్ పర్సన్ సుప్రియ శ్రీనేట్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సోషల్ మీడియా సమావేశం నిర్వహించారు. టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన సోషల్ మీడియా చైర్మన్ మన్నె సతీష్ ఆధ్వర్యంలో, స్టేట్ కోఆర్డినేటర్ పెట్టెం నవీన్ ఈ సందర్భంగా అధ్యక్షుడు పెట్టెం నవీన్ మాట్లాడుతూ

కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ప్రభుత్వ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, కాంగ్రెస్ పార్టీ గెలుపులో సోషల్ మీడియాలో కీలకపాత్ర అని, కష్టపడే వారికీ పార్టీలో పైన ప్రాముఖ్యత ఉంటుందని, ప్రభుత్వంపై వచ్చే తప్పుడు ప్రచారాలను ఎ%శీ%డా కట్టాలని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్ని ప్రతి ఒక్క సోషల్ మీడియా సైనికుడుగా పని చేయాలనీ సూచించారు మరియు సెక్రటరీల నాయకత్వం లో జరిగిన సమావేశంలో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మరియు పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం పాల్గొన్న

పాలకుర్తి నియోజకవర్గ సోషల్ మీడియా టీంఇట్టి కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ సోషల్ మీడియాకు వెన్నెముక అయిన స్టేట్ సెక్రటరీ పెండ్యాల వంశీకృష్ణ, పాలకుర్తి అసెంబ్లీ కో కోఆర్డినేటర్ గంధం సతీష్ ముదిరాజ్, పెద్దవంగర మండల కో ఆర్డినేటర్ ఎరుకల సమ్మయ్య గౌడ్, కొడకండ్ల మండల కోఆర్డినేటర్ బత్తుల వెంకన్న, పాలకుర్తి మండల కో ఆర్డినేటర్ సంపత్ రెడ్డి, కొడకండ్ల టౌన్ కో ఆర్డినేటర్ మసురం మనోహర్, పెద్ద వంగర టౌన్ కో ఆర్డినేటర్ వినోద్, రాయపర్తి టౌన్ కో ఆర్డినేటర్ ఉబ్బని నవీన్ మరియు వివిధ జిల్లాల, వివిధ అసెంబ్లీ, వివిధ మండల కో ఆర్డినేటర్ లు పాల్గొన్నారు.

# వాహనదారులకు అచ్చంపేట ఎస్సై కీలక సూచనలు

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భారత్ అక్టోబర్ 24**

నాగర్ కర్నూల్ జిల్లా అచంపేట పట్టణంలో మైనర్లు వాహనాలు నడిపితే కఠినచర్యలు తీసుకుంటామని ఎస్ ఐ రమేష్, వాహన దారులకు, మైనర్ల కుహెచ్చరించారు.నంబర్ ప్లేట్ లేని వాహనాలు కనిపిస్తే పట్టుకుంటామని హెచ్చరిం చారు. పట్టణములోవాహనాల రాకపోకల కు ఇబ్బంది లేకుండా వ్యాపారులు తమ వస్తువులను రోడ్డుపై పెట్టకూడదని సూచించారు. వివిధ పనుల మీద, సామానుల కొరకు వచ్చే వాహన దారులకొరకు గతం లో ప్రజా ప్రతినిదులు, సీ ఐ, రామకృష్ణ ఉన్నప్పుడు స్థానికి ఎమ్మార్వో కార్యాల యం నుంచి కింది బస్టాండ్ లోని మల్లం కుంట వరకు కలిసి నడుస్తూ వాహనాల పార్కింగ్ కొరకు స్థలాలను చూశారు.అది ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదు.వాహనాలతో పట్టణానికి వస్తే పార్కింగ్ ప్లేస్ లేక ఎక్కడ పెట్టాలో అర్థం కాక స్థలం ఉన్నచోట పెడితే ట్రాఫిక్, కుఅంతరాయం, కలుగుతుందనిట్రాఫిక్, పోలీసులు ఫైన్లు,వేస్తారని,



పార్కింగ్ ప్లేస్ ఉంటే ఈ బాధ తప్పుతుందని వాహన చోదకులు ప్రజాప్రతి నిధు లకు, సంభందిత అధికారులకు విజ్ఞప్తిచేశారు. ఉద యం 8గంటల లోపురాత్రి8తరువాత లోడింగ్ అన్ లోడింగ్,చేసుకోవాలని సూచించారు. త్రిబుల్ రైడిం గ్ చేసే వారి పై కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ సూచనలను వాహన దారులు, వ్యాపారాల యజమానులు పా టించాలని విజ్ఞప్తి చేశారు.

## మిత్రుని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

**నీటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి) అక్టోబర్ : 24**



సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోని తన క్యాంపు కార్యా లయంలో తన చిన్ననాటి స్నేహితుడు మాలె శ్రీనివాస్ 44వ పుట్టినరోజు వేడుకలను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు మాలె శ్రీనివాస్ ను శాలువాతో ఘనంగా సన్మానించి, మిఠాయి తినిపించి. జన్మదిన వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ నా చిననాటి మిత్రుడు ఎల్లవేళలా తమ కుటుంబ సభ్యులతో సంతోషంగా జీవించాలని ఆశీర్వదించడం జరిగింది. మా స్నేహం విడదీయ రానినిదని వారు గుర్తు చేశారు. ఇట్టి కార్యక్రమంలో మిత్రులు ఉజ్వల కళాశాల ప్రిన్సిపాల్ కూచి శ్రీనివాస్ , తాటికొండ రాము, నర్సింలు గోల్డ్ స్మిత్, తాలెల్మరాము, ఆరూర్ శ్రీకాంత్, విష్ణు వర్ధన్ రెడ్డి, కుమార్ డాక్టర్, మరియు పిఎమ్ఆర్ యువసేన నాయకులు రాగం అనిల్ , అఖిల్ , నరేష్ , మనోజ్ , సోమశంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# నక్కలగండి ప్రాజెక్టు భూ నిర్వాసితులకు న్యాయం అయ్యే విధంగా కృషి చేస్తాం

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ అక్టోబర్ 24**

శ్రీశైలం లెఫ్ట బ్యాలెన్సింగ్ కెనాల్ గుండె బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నక్కలగండి ప్రాజెక్టులో భూములు కోల్పోయిన మర్లపాడు కేశ తండా రైతులకు ఆర్ఎన్ఆర్ ప్యాకేజీ నష్ట పరిహారం వర్తింప చేయాలని అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లగా ఎమ్మెల్యే వంశీకృష్ణ గ్రామస్తులతో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు ని హైదరాబాదులోని



తన స్వగృహము ఎందు గ్రామస్తులతో కలిసి నక్కల గండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ భూ నిర్వాసితులకు నష్టపరిహారము వందే విధంగా కృషి చేయాలని మంత్రి జూపల్లి ని కోరడం జరిగినది. ఈ విషయంపై స్పందించిన మంత్రి జూపల్లి కృష్ణారావు రైతులు అందరికీ న్యాయం న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామనాథం, మాజీ సర్పంచ్ భాస్కర్, లక్ష్మణ్ దశరథం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## లింగాల ఎస్సై గా బాధ్యతలు చేపట్టిన ఏ నాగరాజు

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ అక్టోబర్ 24**

లింగాల మండల నుతన ఎస్సై గా ఏ నాగరాజు బాధ్యతలూ సేకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్సై జగన్ మోహన్ వనపర్తి వి అర్ కు బదిలీ అయ్యారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రము లో వి అర్ నుంచి బుదవారం లింగాల పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా బాధ్యతలూ చేపట్టారు. వారికి లింగాల పోలీస్ స్టేషన్ సిబ్బంది ఏ ఎస్సై శ్రీనివాసులు. హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య. రైటర్ ప్రతాప్. హెూం గార్డ్ ఉసేన్. లు నూతనంగా బాధ్యతలూ చేపటిన ఎస్సై నాగరాజుకు ఘనస్వాగతం పలికారు. అనంతరం శాలువాలతో పూల మాలలతో ఘనంగా సత్కరించారు.



## అచ్చంపేట నియోజకవర్గం ప్రజలు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ అక్టోబర్ 24**

అచ్చంపేట పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నవంబర్ మూడో తేదీ నుండి ప్రముఖ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగినది. ఏ ఉచిత కంటి వైద్య శిబిరం వారం రోజులపాటు నిర్వహిస్తారని ఇక్కడ కంటి ఆపరేషన్ తో పాటు కంటి అద్దాలు అదేవిధంగా దానికి సంబంధించిన మెడిసిన్ అందజేస్తారని తెలియజేయడం జరిగినది కావున అచ్చంపేట నియోజకవర్గం లో ఉన్న ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా తెలియజేయడం జరిగినది.

# దేశంలోనే పార్టీ సభ్యత్వంలో బిజెపి పార్టీ అగ్రస్థానం



## బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు ఏనుగుల తిరుపతి

**ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్ కంటోన్మెంట్ అక్టోబర్ 24:**

దేశంలోనే అతి శక్తివంతమైన పార్టీగా బిజెపి అవతరించిందని, బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు ఏనుగుల తిరుపతి అన్నారు. గురువారం ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లోని అంజయ్య నగర్ లో బిజెపి పార్టీ సభ్యత్వం కార్యక్రమాన్ని ఏనుగుల తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏనుగుల తిరుపతి మాట్లాడుతూ... దేశంలోనే పార్టీ సభ్యత్వంలో అగ్రస్థానంలో బిజెపి పార్టీ ఉంది అని అన్నారు. పార్టీ ఆదేశాల మేరకు గురువారం నాడు 300 మందికి పార్టీ సభ్యత్వం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రమేష్, బిజెపి యువమోర్చా రాష్ట్ర నాయకులు కార్తీక్, బిజెపి పార్టీ కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సొంత నిధులతో గిరిజన తండాల్లో బోరు వేయించిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ అక్టోబర్ 24**



పదర మండలం చెన్నంపల్లి తండా గ్రామపంచాయతీ యొక్క గ్రామస్తులు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తో వారి గ్రామానికి బోరు, బోరు మోటర్ కావాలని అడిగిన వెంటనే ఎమ్మెల్యే డాక్టర్ చెక్కుడు వంశీకృష్ణ వారి సొంత నిధులతో బోరు వేయించడం జరిగినది. ఈ బోరు 2 ఇంచుల మేరకు నీరు పడడంతో వెంటనే అందులో బోరు మోటర్ కూడా ఇప్పించడం జరిగినది. ఈ విషయంపై గ్రామస్తులు వారు అడిగిన వెంటనే బోరు వేయించినారు కావున ఎమ్మెల్యే డాక్టర్ చెక్కుడు వంశీకృష్ణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హనుమంతు నాయక్, బాలు నాయక్ గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు గ్రామ కార్యదర్శి పాల్గొన్నారు.

## పోలీసుశాఖ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

**పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు అక్టోబర్ 24**



పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీసుశాఖ ఆధ్వర్యంలో గురువారం బైక్ ర్యాలీ నిర్వహించారు. పెద్దవంగర పోలీస్ స్టేషన్ వద్ద తహసీల్దార్ మహేందర్, ఎస్సై క్రాంతి కిరణ్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. పోలీస్ స్టేషన్ నుంచి అంబేద్కర్ చైరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో సిబ్బంది ఈర్య నాయక్, శ్రీను, విజయభాస్కర్, సంతోష్, జర్నలిస్టు, యువకులు తదితరులు పాల్గొన్నారు

## భవన నిర్మాణ కార్మికులకు ఉచిత నైపుణ్య అభివృద్ధి శిక్షణ తరగతులు ప్రారంభం

**తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)అక్టోబర్ 24**



భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పరిధిలో నమోదైన నిర్మాణ కార్మికులకు నైపుణ్య శిక్షణ అందించాలని కార్మిక శాఖ నిర్ణయించింది. నేషనల్ అకాడమీ అఫ్ కన్స్ట్రక్షన్ జాతీయ నిర్మాణ రంగం సంస్థ ద్వారా భవన నిర్మాణ రంగ%శీ%లో పనిచేయుచున్న 18-45 సంవత్సరముల యువతి యువకులకు 15 రోజులు తాపీ మేస్త్రి,బిల్డింగ్ వర్క్ వృత్తిపరమైన నైపుణ్య అభివృద్ధి తరగతులను తొర్రూర్ రైతు వేదిక లో గురువారం శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. శిక్షణ సమయంలో ఉచితంగా మధ్యాహ్నం భోజన%శీ%, యూనిఫామ్, సిఫ్టీ హెల్మెట్ ఇవ్వబడును, స్టేషనరి నోట్ బుక్,బాల్ పెన్ బ్యాగు ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది.. స్టయిఫండ్ రోజుకు 300 రూపాయలు చొప్పున 15 రోజులకు లేబర్ డిపార్ట్మెంట్ ద్వారా 4500 రూపాయలు ఇవ్వబడును. శిక్షణ అనంతరం న్యాక్ స్కిల్ సర్టిఫికెట్ 80శాతం హాజరు ఉన్నవారికి ఇస్తారు.. అభ్యర్థిని అభ్యర్థులు పూర్తి బయోడేటాతో జిరాక్స్ కాపీలు లేబర్ కార్డు,రేషన్ కార్డు,ఆధార్ కార్డు,బ్యాంక్ అకౌంటు 4పాస్ ఫోటోలు తీసుకొని న్యాక్ ట్రైనింగ్ సెంటర్ ఇంచార్జ్ టి. వేణుగోపాల,ే ి.శ్రీనివాస్ 7013001819, 9701016636 సంప్రదించాలని వారు కోరారు.

## స్కిల్ డెవలప్మెంట్ పార్లమెంటరీ కమిటీ సభ్యుడుగా ఎంపీ మల్లు రవి ఎన్నిక

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ అక్టోబర్ 24**



భారత పార్లమెంటరీ వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన స్కిల్ డెవలప్మెంట్ పార్లమెంటరీ కమిటీ సభ్యుడుగా నాగర్ కర్నూలు జిల్లా పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలోని స్కిల్ డెవలప్మెంట్ కోసం తన వంతుగా ప్రయత్నాలు చేస్తానని అదేవిధంగా స్కిల్ డెవలప్మెంట్ కు కావలసిన అన్ని సహాయ సహకారాలు అందే విధంగా కృషి చేస్తానన్నారు.

## ఎంసీపీఐ(యు)తో ఎంసీపీఐకి ఎలాంటి సంబంధం లేదు

◆ ఎంసీపీఐ మండల కన్వీనర్ మర్రిపెల్లి మొగిలి, కో కన్వీనర్ జాటోత్ బిచ్చానాయక్

**కేసముద్రం, (నేటి ఫోకస్ న్యూస్)-అక్టోబర్ 24:**



ఎంసిపిఐ (యు) పార్టీతో తమకు ఎలాంటి సంబంధం లేదని ఎంసిపిఐ మండల కన్వీనర్ మరిపెల్లి మొగిలి, కోకన్వీనర్ జాటోత్ బిచ్యానాయక్ స్పష్టం చేశారు. కేసముద్రంలో గురువారం అఖిలభారత కార్మిక సంఘాల కేంద్రం(ఎఐసిటియు) రాష్ట్ర మహాసభలు ఈనెల 28, 29 తేదీల్లో కరీంనగర్ లో నిర్వహిస్తుండగా ఈ మహాసభలను విజయవంతం చేయాలని కరపత్రాలను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధన కోసం కరీంనగర్ లో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి 350 మంది ప్రతినిధులతో పదివేల మందితో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహాసభకు కార్మికులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఎంసిపిఐ, ఎంసిపిఐ(యు) కి మధ్య తేడా తెలియని నాయకులు తమ పార్టీ గురించి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. వేర్వేరు పార్టీలు అయినప్పటికీ ఒకే పార్టీగా భావిస్తూ తమ పార్టీపై ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి కంచె వెంకన్న ఆరోపణలు చేయడం ఆయన అవివేకానికి నిదర్శనమని విమర్శించారు. తమ సంఘం రాష్ట్ర మహాసభలు జరుగుతున్న సమయంలో విరాళాల సేకరణను అక్రమ వసూలుగా చిత్రీకరిస్తూ తోటి కమ్యూనిస్టులను విమర్శించడం కంచె వెంకన్న దిగజారుడుతనానికి నిదర్శనమని ఆరోపించారు. నిత్యం పంచాయతీలు చేస్తూ ఓంకార్ గారి పేరును వాడుకుంటూ పబ్బం గడుపునే కొంత మంది నాయకులకు ఎంసిపిఐ గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. మా కార్మిక సంఘానికి వస్తున్న ఆదరణ చూసి మతిభ్రమించి తప్పుడు ఆరోపణలు చేస్తున్న కొంతమంది నాయకులకు ప్రజలు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీలో కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జ్ బండి రమేష్**

**ఫోకస్ న్యూస్, బాల నగర్ కంటోన్మెంట్-అక్టోబర్ 24:**

ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా చూస్తామని, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్ బండి రమేష్ అన్నారు. కూకట్ పల్లి నియోజక వర్గంలోని వివిధ డివిజన్ లకు చెందిన 15 మంది కుటుంబాలకు చెందిన లబ్ధిదారులకు 5లక్షల 90వేల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, పార్టీ సీనియర్ నాయకుడు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు తో కలిసి లబ్ధిదారులకు బండి రమేష్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డికి, బండి రమేష్ కు మరియు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, కూకట్ పల్లి డివిజన్ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.





# ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

## అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)ం -ఆర్.భరత్ అక్టోబర్ 24:**

బల్మూర్ మండలంలో గురువారం వివిధ చెరువులలో చేప పిల్లలను ఎమ్మెల్యే వంశీకృష్ణ నాయకులు మత్స్య కార్మికుల తో కలిసి చెరువులలో వదిలారు. బల్మూరు గ్రామ శివారులో నల్లచెరువు, తుమ్మెన్ పేట గోదల్, కొత్తపల్లి గ్రామాల్లో ఉన్నటువంటి చెరువులలో చేప పిల్లలను వదలటం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్య శాఖ ఆధ్వర్యంలో 100 శాతం రాయితీపై ఉచిత చేప పిల్లలను విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముదిరాజులు గంగపుత్ర సోదరులందరూ కూడా ఈ యొక్క చేపల పెంపకం వాటి అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. మత్స్యశాఖ సహకర సంఘాల సొసైటీ సభ్యులు చెరువులో విడిచిన చేపలను సంఘాలు సొసైటీల వారిగా విభేదాలు లేకుండా సమస్యలను పరిష్కరించుకోవాలని. ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వం మత్స్యశాఖ ద్వారా ఏర్పాటు చేస్తున్న ఈ యొక్క చేప పిల్లల పంపిణీ అన్ని చెరువులలో కూడా వేసి వాటి అమలు బాధ్యత సొసైటీలు చూసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా



మత్స్యశాఖ అధికారి రజిత, మండల పార్టీ అధ్యక్షులు వెంకటరెడ్డి నాయకులు నర్సింగరావు కాశన్న యాదవ్, నర్సింగ్ రావు, రాంప్రసాద్, గౌడ్ జంగయ్య ఖదీర్ శైలేష్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ డాక్టర్ వెంకటయ్య, శ్రీనివాసులు మైసన్న అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# ప్రజా ప్రభుత్వంలోనే రైతును రాజు చేయడం సాధ్యం

**- చివరి గింజ వరకు కొనుగోలు చేసే బాధ్యత మాదే**

**- సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు 500 బోనస్....**

**- రైతులు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది**

**- వర్ధన్నపేట మండలంలోని పలు గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.**

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి, శ్రావణ్:**

రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు 500రూపాయల బోనస్ - టేస్కాబ్ చైర్మన్ రవీందర్ రావు ఐనవోలు మండలంలో నందనం రైతు సేవా సహకార సంఘం మరియు పాక్స్ వర్ధన్నపేట %ం% ఐకేపీ ఆధ్వర్యంలో దమ్మనపేట మరియు ఇల్లందలో చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుతో కలిసి ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ సన్న వడ్లకు మార్కెట్ ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందిస్తున్నట్లు దీని కోసం 25వేల కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం సమాకూర్చడం జరిగింది అని ఎలాంటి నిబంధనలు లేకుండా రైతులు ఎన్ని క్వింటాలు పండించిన 500 బోనస్ ఇస్తాం అని రెండు రకాల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి దొడ్డు రకం, సన్న రకం వడ్లను వేరు వేరుగా కొనుగోలు చేస్తాం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటాం ధాన్యం అమ్మిన రైతులకు రెండు, మూడు రోజులలో డబ్బులు జమ చేసేలా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మరియు వివిధ శాఖల అధికారులు, సొసైటి డైరెక్టర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

